వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 02 మార్చి 2024

## వైఎస్ఆర్‌సీపీలోకి సతీష్‌కుమార్‌రెడ్డి



వేంపల్లె, మార్చి 1, ప్రభాతవార్త

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో పులివెందుల టీడీపీ నేత, శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సతీష్‌కుమార్‌రెడ్డికి వైఎస్ఆర్‌సీపీ క ండువా కప్పిన సీఎం జగన్ ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటరు రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, పలువరు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో మాదిగ అమరవీరుల దినోత్సవం

బి.కొత్తకోట, మార్చి 1, ప్రభాతవార్త



బి.కొత్తకోట మండల కేంద్రంలలోఎ ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ ఆర్కే రఘు ఆధ్వర్యంలో శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బి.కొత్తకోట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు మృతులు పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర మాదిగ, మహేష్ మాదిగ, భారతి మాదిగ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామన్నారు. ఎస్సీ వర్గీక రణ కచ్చితంగా సాధిస్తామని సాధించినప్పుడే నిజమైన అమరవీరులకు ఇచ్చే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానీ, వెంకటేష్, ఈశ్వరప్ప, చౌడప్ప, కర్నాటక దండోరా నాయకులు మంజు నాథ్, బాబు, విద్యార్థులు నరేంద్ర, దుమ్ము నివాస్, గణేష్, రాజు, నవీన్, ఆకాష్, విజయ్‌కుమార్, ధనుష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాల్లో మండిపల్లి





రాయచోటిటౌన్, మార్చి 1, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం బండ్లపెంటలో వెలసిన శ్రీశ్రీశ్రీ యూసుఫ్ ఫా ఖాదిరి దివానే సాహెబ్ పెద్ద దర్గా 66వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఉరుసు ఉత్సవాలలో భాగంగా గంథం సందర్భంగా దర్గా కమిటీ పెద్దలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు సుగవాసి సుబ్రమణ్యం, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు. వీరిద్దరిని దర్గా కమిటీ ప్రెసిడెంట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. గంధం సందర్భంగా, సుగవాసి సుబ్రమణ్యం, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు దివానే సాహెబ్ దర్గాలో చాదర్‌ను సమర్పించి చదివింపులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి బండ్లపెంట దివానే సాహెబ్ దర్గా రాయచోటిలోనే కాక ఇతర జిల్లాలలో కూడా ప్రత్యేక గుర్తింపు ఉందని, భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా దివానే సాహెబ్ బాబబా మహిమలు ఉన్నాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దివానే సాహెబ్ ఉరుసు ఉత్సవాలలో పాల్గొని మతసామరస్యాన్ని చాటి చెబుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాయచోటి హిందూ, మహమ్మదీయ సోదరులందరూ తనను, తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, ప్రతి ముస్లీం మైనార్టీలకు అండగా ఉంటానని, వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని ఆ భగవంతుని సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో అభ్యర్థించారు. దర్గా కమిటి ప్రెసిడెంట్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్‌తో పాటు పూల వ్యాపారి మదనీబాష, మాజీ సర్పంచ్ నాగేశ్వరనాయుడు, సగీర్, మస్తాన్, అష్రఫ్, షాహుల్, దర్గా షరీఫ్, ఇమ్రాన్, శివ, రమేష్, సాంబశివరెడ్డి, కొండా పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

### కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

### అన్నమయ్య జిల్లాలో 31478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 24,80 కోట్లు జమ

రాయచోటి, మార్చి 1, ప్రభాత వార్త :



పేదరికంలో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యాదీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి తలి, విద్యార్థుల జాయింట్ అకౌంట్‌లో నేరుగా జమ చేయడం జరిగింది. రాయచోటి కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బిసి సంక్షేమశాఖ అధికారి సందప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం విద్యార్థుల అదృష్టమని, ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం వరం లాంటిదని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా దీవెన సాయం సద్వినియోగం చేసుకొని లక్ష్యం వైపు అడుగు వేయాలన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాటశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడం జరిగిందని, ఇంత మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అక్టోబర్, డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి అర్హులైన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 24,80,81,198 రూపాయల మెగా చెక్కును విద్యార్థుల వారి తల్లులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శాఖ, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర ప్రొఫైషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు

# ఎమ్మెల్యే రాచమల్లు భూమిపూజ





ప్రొద్దుటూరు, మార్చి 01, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజవకర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ముందుగా మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో 40లక్షల అంచనా వ్యయంతో కౌన్సిలర్ ఎం.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సర్పంచ్ గద్దె మోష దేవిప్రసాద్ రెడ్డి, కొండయ్య, ఒబయ్యల ఆధ్వర్యంలో 40లక్షల అంచనా వ్యయంతో కాలువల నిర్మాణానికి ఆయప భూమి పూజ చేశారు. అనంతరం 20లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఎంఐజి కాలనీ ఆర్చి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, వైసిపి నాయకులు శివకుమార్ యాదవ్, కౌన్సిలర్ పిట్టా బాలాజి, మార్కెట్‌యార్డ కమిటి సభ్యులు మేరి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ



బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సచివాలయం ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలను తీసుకెల్లిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ డిసి. గోవిందదరెడ్డి, ఎమ్మెల్యే సుధ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె చెన్నకేశవస్వామిని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, యువనాయకులు ఆదిత్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి,కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల అధ్యక్షులు సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ వాకమళ్ల రంగారెడ్డితో పాటు పలువురు కమిటి సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాదీవెన కార్యక్రమాన్నినిర్వహించి ప్రతి ఒక్కరినీ కలవడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి ఇంట్లో వారు పొందిన లబ్దిని గురించి తెలియజేస్తూ , రాబోయే రోజులలో పథకాలను మరింతమందికి చేరువయ్యేలా చూస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో జగన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ పుత్తా లక్ష్మిదేవి, శ్రీరాములు, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణయ్య, శీనయ్య, వంకెల పోలిరెడ్డి,ఎన్నికల పరిశీలకులు సుధాకర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు దస్తగిరి ,స్టేట్ డైరెక్టర్ కేశవరెడ్డి, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, పుత్తా మహేష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, పంగా చెన్నక్రిష్ణారెడ్డి, డాక్టర్ శ్రీనుతో పాటు పలువురు వైసీపీ నాయకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

### జమ్మలమడుగు నియోజకవర్గం పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ






కడప క్రైం, మార్చి 1, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డీఎస్పీ డా.టీడీ యశ్వంత్, సీఐలు, ఎస్సైలు, సెక్టార్ పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన ఎస్పీ**

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గ నిధుల్లో పాల్గొనే కేంద్ర సాయుధ బలగాలకు కల్పించాల్సిన వసతి ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శుక్రవారం పరిశీలించారు. జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర బలగాల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జమ్మలమడుగు డీఎస్పీ టీడీ యశ్వంత్‌ను ఆదేశించారు. జమ్మలమడుగు ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజు, జమ్మలమడుగు సీఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పోటీకి ఐబీ సిలబస్

### సంబేపల్లె హైస్కూలుకు ఐబీ కరిక్యులం అంతర్జాతీయ ప్రతినిధులు
### - ఐబబీ సిలబస్ అమలుపై అధ్యయనం
### - పాఠశాలలోని బోధన, సదుపాయాల పరిశీలన

సంబేపల్లె, మార్చి 1, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా 2025-26లో 1వ తరగతి నుంచి ఐబీ సిలబస్ అమలులోకి రానున్న దృష్ట్యా సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఉదయం ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబీ) కరిక్యులం రూపకల్పన సభ్యులు సందర్శించారు. వారిలో అమెరికాకు చెందిన సీనియర్ మేనేజర్, ఇంగ్లండ్‌కు చెందిన పర్సనల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారులు ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నాడు-నేడు ద్వారా సమకూరిన తరగతి గదులు, తాగునీరు, విద్యుత్తు సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను గురించి ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పిరియడ్ల ప్రకారం ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించారు. జగనన్న గోరు ముద్దను సైతం రుచి చూశారు. పాఠశాలలోని డిజిటల్ విద్య, ద్విభాషా పాఠ్య పుస్తకాలు, లైబ్రరీ, యూనిఫాం, భౌతిక, జీవశాస్త్ర నరపయోగశాలలను పరిశీలించి ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం ఎస్సీఈఆర్టీ అధ్యాపకులు గిరిబాబు యాదవ్ మాట్లాడుతూ 2025-26లో 1 నుంచి ఐబీ సిలబస్ అమల్లోకి వస్తుందన్నారు. 2035 నాటికి పదో తరగతికి, 2037 నాటికి 12వ తరగతికి అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త భరత్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

### - అంతిమయాత్రలో పాడె మోసిన శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, మార్చి 1(ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా సోషియల్ మీడియా కోకన్వీనర్ మలసాని భరత్ కుమార్‌రెడ్డి భౌతికకాయానికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం మండలంలోని అరవీడు గ్రామం కసిరెడ్డిగారిపల్లెలో జరిగిన అంతిమ యాత్రలో శాసన మండలి వైస్‌ఛైర్మన్ జకియాఖానంతో కలిసి పార్టీ సైనికునికి అశ్రు నయనాల మధ్య తుది వీడ్కోలు పలికారు .అంతిమ యాత్రలో స్వయంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తన భుజాలపై భరత్ పాడె మోస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అంత్య క్రియల్లో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లి యదు భూషణ్‌రెడ్డి, ఎస్‌కె ఖాదర్‌మొహిద్దీన్, మాజీ మార్కెట్ వైస్‌ఛైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, సోషియల్ మీడియా కార్యకర్తలు, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ శ్రీనివాస్ 2లో

ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం 2లో

## మేలు చేసిన ప్రభుత్వాన్నే గెలిపించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 01, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక 14వ వార్డులో వార్డు కౌన్సిలర్ షేక్ జీలాని బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దంపతులు, కుమారుడు రాఘవేంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మీడియాతో మాట్లాడుతూ 14వ వార్డులో సుమారు 95శాతం పేద కుటుంబాలు నివసిస్తున్నాయని అందులో ముస్లింలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. అందుకే ఈ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల ద్వారా సుమారు 35కోట్ల రూపాయలు లబ్ది చేకూరిందని అన్నారు. వార్డులో 1100 కుటుంబాలు నివసిస్తున్నాయని వారికి 35కోట్లు సంక్షేమం అందడం సంతోషకరమన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా సుమారు 2కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అంతే కాకుండా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 600కోట్లతో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. 24వేల మంది ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టామన్నారు. నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, నూతన బస్టాండ్, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మౌళిక వసతుల ఏర్పాటు, ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణ, త్రాగునీటి పైప్‌లైన్లు మార్చుట, పెద్ద నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు పాతకోట బంగారు మునిరెడ్డి, సీఎస్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్లు సత్యం, కమాల్‌బాష, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి : డీవైఎఫ్ఐ

ముద్దనూరు, మార్చి 01, ప్రభాతవార్త



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు మార్చి 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు బద్వేల్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ తరగతు లకు జిల్లాలోని యువజన రంగం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆనడు ముద్దనూరు నందు జిల్లా తరగతులకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2,3 తేదీలలో బద్వేల్ కేంద్రంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ తరగతులకు డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు, జిల్లాలోని యువజన సంఘం నాయకులు అందరు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ముద్దనూరు మండల నాయకులు కరుణాకర్, అనిల్, పవన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఖాజీపేట, మార్చి 01, ప్రభాతవార్త

ఖాజీపేట మండల పరిధిలోని ఏపి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవే శాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశం పొందే విధ్యార్థులు ఓసీ, బీసీలు 150రూపాయలు, ఎస్సీ, ఎస్టీలు రూ. 75 చెల్లించి ఈనెల 31వ తేది లోపల డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఎస్‌ఈ.ఏపీ.జీఓవి.ఇన్ లేదా ఏపిఎంఎస్.ఏపి.జీఓవి.ఇన్ సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశములు ప్రతిభ ఆధారంగా ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వడబతాయని అన్నారు. ఏప్రిల్ 21వ తేదిన పాఠశాలలో ప్రవేశ పరిక్ష నిర్వహిస్తారని తెలిపారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఖాజీపేట, మార్చి 01, ప్రభాతవార్త




మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న డిగ్రీ విధ్యార్థులను శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి అభినందించారు. మండల పరిధిలోని సాహిత్య డిగ్రీ కాలేజ్ సహకారంతో శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ వారి చేత శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సాహిత్య డిగ్రీ కాలేజ్ ఆవరణంలో ప్రిన్సిపల్ సంజీవరెడ్డి సహకారం అందించడంతో స్వచ్ఛందంగా 50మంది విధ్యా ర్థులు రక్తదానం చేశారని ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు. రక్తం లేక యాక్సిడెంట్ అయినప్పుడు, డెలివరీ టైంలో, అనారోగ్యం పాలైనప్పుడు చెప్ప లేనంత మంది ప్రాణాలు విడిచే పరిస్థితి ఉందన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని పిలుపునిచ్చారు. మనిషిని మనిషే కాపాడవచ్చు అని, ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన మరలా కొత్త రక్తం ఏర్పాటు అవుతుందని, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సాహిత్య కాలేజ్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపి, రక్తదానం చేసిన ప్రతి విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, కాలేజి యాజమాన్యం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

### డిప్యూటి డీఎంహెచ్ఓ మల్లేష్

చాపాడు, మార్చి 01, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నా ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి డీఎంహెచ్ఓ మల్లేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మడూరు గ్రామంలో వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వివిధ రకాల వ్యాధులతో పాటు వ్యాధి నిర్ధారణలు, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసి కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల అనంతరం మందులు కూడ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కావ్య మాధురి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఎంఎల్‌ఎచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పశు వైద్య సహాయకుల నియామకం

దువ్వూరు, మార్చి 01, ప్రభాతవార్త

మండల పరిదిలోని 3రైతు భరోసా కేంద్రాలకు అనుబంధంగా ముగ్గురిని పశు వైద్య సహాయకులుగా నియమించినట్లు ఎంపీడీఓ శివప్రసాద్ తెలిపారు. జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా వీరి ఎంపిక జరిగినట్లు తెలిపారు. చిన్న సింగన పల్లెకు సుప్రజ, యర్రబల్లెకు సుబ్బ రామచంద్ర, ఎంకుపల్లెకు మహితలను నియమించారు. వీరు శుక్రవారం ఆయా గ్రామాల సచివాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. వీరు గ్రామాల్లో ఉండి అక్కడ ఉన్న పశువులకు వైద్యసేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. రైతులకు మంచి సేవలు అందించాలని ఈ సంధర్భంగా తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఆర్డీవో



ముద్దనూరు, మార్చి 01, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జమ్మల మడుగు ఆర్డీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు, వేల్పుచర్ల, బడుగువారి పల్లె, చిన్న కత్తెరపల్లె, ఆరవేటిపల్లె గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి వసతులపై ఆరా తీశారు. ఓటు వేసేం దుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ మీనా, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 01, ప్రభాతవార్త




స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పెద్దశెట్టిపల్లె గ్రామంలో విధ్యార్థులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్, హానికర వ్యర్థాలను సేకరించి వాటిని పంచాయతీలోని క్లీనింగ్ విభాగానికి అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మిరెడ్డి విధ్యార్థులకు పరి శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ గ్రామం మొత్తం శుభ్రం చేయడంతో విద్యార్థుల కృషి అభినంద నీయం అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నాగరాజు, యాసీన్, ఓబులరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 3న రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 01, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం ఈనెల 3వ తేదిన ప్రొద్దుటూరులో జరప నున్నట్లు ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ జివిజి మహేష్, కార్యదర్శి డాక్టర్ హరీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐఎంఎ హాలులో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ సమీపంలోని డాక్టర్ త్యాగరాజుల రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ జోన్-3 ప్రాంతీయ వార్షిక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వైద్యుల ధృవపత్రాలు పునరుద్దరణ చేయించు కోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న పలు విశయాలను చర్చిస్తామన్నారు. వైద్య నిపుణులు సూచన లు, సలహాలు కూడ స్వీకరించేందుకు చక్కని వేదికగా ఆదివారం జరిగే సమావేశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిడిపి ఇన్చార్జి వ్యాఖ్యలకు నిరసనగా వాలంటీర్ల ధర్నా

ప్రొద్దుటూరు, మార్చి 01, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మున్సి పాలిటీ పరిధిలోని వాలంటీర్లు శుక్రవారం సాయం త్రం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రవీణ్ డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ ఆరో వార్డు లో జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమంలో తమను బట్టలు ఊడదీసి కొడతామని టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శణమన్నారు. వాలంటీర్లలో అధిక శాతం మహిళలు ఉన్నారని వారు గుర్తు చేశారు. కరోనాలో ప్రవీన్ ఇంటి నుంచి బయ టికి రాలే దని, వాలంటీర్లమైన మేము ఊరంతా తిరిగి ప్రజలకు సేవలు అందిం చామని గుర్తు చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రవీణ్ కుటుంబానికి కూడ రైతుభరోసా అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇంటిలో నుంచి బయటికి రాకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి అన్ని రకాల సర్టిఫికెట్లు, పథకాలు ఇస్తున్నామన్నారు. జన్మభూమి కమిటీల మాదిరి మేము పర్సంటేజీలు తీసుకోలేదన్నారు. వెంటనే టిడిపి ఇన్చార్జీ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వాలంటీర్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 01, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్త పల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్‌లో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీ ణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రక టించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సంబంధిత కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమలో ఆర్ఎంపి ప్రసాద్, పాల సుబ్బరాయుడు, బాబా ఫక్రుద్దీన్, రమణారెడ్డి, మారుతి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి శ్రీని వాస్ యాదవ్, రాజుపాళెం సర్పంచ్ సానా వెంకట సుబ్బారెడ్డి, వెలవలి పద్మ నాభరెడ్డి, టీఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీని వాసులు, పొట్టిపాడు గంగాదత్, ద్వారకానగర్ కిట్టు, ఆచార్ల కాలనీ వీర ప్రతాప్‌రెడ్డి, చౌటపల్లి శివ నర్సింహులు, ఉస్మాన్ టిడిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## పొలంలో దారి కోసం దౌర్జన్యం తగదు

### - బాధితుడు దారా ఓబులేసు ఆవేదన

కడప కార్పొరేషన్, మార్చి 1, ప్రభాతవార్త



తమ పట్టా పొలంలో దారి కావాలని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని దారా ఓబులేసు ఆరోపించారు. ఈ విషయమై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. శుక్రవారం కడపలో మీడియాతో ఆయన మాట్లా డుతూ వీఎన్.పల్లి మండలం, లింగాల గ్రామంలో ఉన్న సర్వే నంబరు 235లో దారి కావాలని ఇద్దరు సోదరులు కోరుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పెద్దమ్మ తల్లి, గంగమ్మ తల్లి దేవాలయాలు నిర్మించా మని, టీటీడీ సహకారంతో ఆరెండు దేవాలయాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రయ త్నిస్తున్నామని చెప్పారు. భూమిలో బోరు కూడా వేశామని, ఆ బోరు ద్వారా దేవాలయాలకు, పక్కనే ఉన్న గ్రామానికి నీరు అందిస్తామని తెలిపారు. అయితే ఆ బోరుకు విద్యుత్తు కనెక్షన్, మోటారు ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. పైగా భూమిలో దారి కావాలని పట్టు పడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు, మండల తహసీల్దారుకు ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా అధికారులు స్పందించి తగు న్యాయం చేయాల్సిందిగా వేడుకున్నారు.

## దువ్వూరులో మంచి నీటి సమస్య

దువ్వూరు, మార్చి 01, ప్రభాతవార్త

మండల కేంద్రమైన దువ్వూరులో వారం రోజులుగా మంచినీటి సమస్య రావడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఇందిరమ్మ కాలనీ, కేసీ కెనాల్ వైపు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇళ్లకు వారం రోజులుగా నీరు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. కనీసం పొలాల వద్దకైన పోయి తెచ్చుకుందామంటే అక్కడ కూడ బోర్లలో సక్రమంగా నీరు రావడం లేదు. ఈ విశయాన్ని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయిన ఇంత వరకు స్పందించలేదు. రోజు పైపులు వేస్తాం, నీరు వస్తుందని చెబుతున్నారే కానీ ఇంతవరకు నీటి సమస్య పరిష్కారం కాలేదు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు,

## వెయ్యి కుటుంబాలు వైసిపిలోకి చేరిక

రైల్వేకోడూరు ప్రభాతవార్త మార్చి 1



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీకి చెందిన అతిరథ మహా రథులు వెయ్యి కుటుంబాలకు చెందిన ఆపార్టీ శ్రేణులు శుక్రవారం పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ఎంపిపి ధ్వజారెడ్డి నేతృత్వంలో దాదాపు వెయ్యి కుటుంబాలకు చెందిన టిడిపి ఎంపీ సమక్షంలో వైసిపిలోకి చేరారు. ఈ సందర్బంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఓబనపల్లి, బయనపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ నాయకునికి పదవి లేదనే బాధతో వైసిపిలో చేరు తున్నామని తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో తెలుగుదేశం పార్టీపై విరక్తితో వందలాది మంది వైసిపి తీర్థం పుచ్చుకుంటున్నారని చెప్పారు. కొరముట్ల శ్రీని వాసులు, ధ్వజారెడ్డి వైసిపి పార్టీ ని బలోపేతం చేసేందుకు శ్రమిస్తున్నారని చెప్పారు. మంగం పేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో అభివృద్ధిపై దృష్టి సారించి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను అణగారిన వర్గాలకు అందజేయడంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు విశేష కృషి చేయడంతో పలువురు ఆకర్షితులై వైసిపిలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైల్వేకోడూరుకు చెందిన పంజం సుకుమార్‌రెడ్డి, తోట శివసాయి, వైసిపి శ్రేణులు మల్లు క్రిష్ణారెడ్డి, సర్పంచులు నాయిని హరిక్రిష్ణారెడ్డి, సుబ్ర మణ్యంరాజు, గోపి, చంద్రశేఖర్, రామకృష్ణ, వై.చంద్రశేఖర్, అన్వర్‌బాష, కరీ ముల్లా, శంకరయ్య, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులును, ధ్వజారెడ్డిని పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ శివ సాయిని గజమాలతో సత్కరించారు.

## సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే ఎలా?

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్

రాజంపేట అర్బన్ మార్చి 1 ప్రభాతవార్త



జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల గందర గోళంగా మారిందనీ, ప్రచారం తప్ప విద్యార్థులకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. శుక్రవారం జగనన్న విద్యాదీవెన విడుదలైన సందర్భంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో మై ఫస్టు ఓట్ సిబియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ఇంజ నీరింగ్ కోర్సు పూర్తి కావస్తున్నా విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయక పోవడం దారుణమన్నారు. ఫీజు కట్టకపోతే యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వరని తెలిపారు. జగనన్న విద్యాదీవెన కాదనీ, దగా విద్యాదీవెన అని విమ ర్శించారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా నిధులు విడుదల చేయకుండా రోజుకొక బటన్ నొక్కడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ బటన్ నొక్కి విద్యార్థుల మీద యాజమాన్యాలు గొంతుపై కత్తిపెట్టేలా చేస్తున్నారని అన్నారు. జగన్ బటన్ నొక్కిన మరుసటి రోజు యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు నవీన్, సుబ్బు, చంద్ర, హేమంత్, ప్రేమసాగర్ పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో పోస్టర్లు ఆవిష్కరించిన పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్ మార్చి 1 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా ఈనెల 3వ తేదిన చేపట్టే పల్స్‌పోలియో కార్యక్రమం రాజంపేట మున్సిపల్ పరిధిలో విజయవంతం చేసేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పోలా శ్రీనివాసులురెడ్డి కోరారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో పల్స్‌పోలియో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనం తరం మాట్లాడుతూ చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్ మార్చి 1 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో రూ. 12.45 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పంపిణీ చేశారు. రాజంపేట పట్టణానికి చెందిన నామానుష, విద్యుత్ నగర్‌కు చెందిన కరీముల్లా, పోలికి చెందిన సుబ్బలక్ష్మి, అక్కవరం ప్రవీణ్‌కుమార్, సుధాకర్, కురువపల్లె రమేష్‌కు ఈ మొత్తాన్ని అందజేశారు. కార్య క్రమంలో రాజంపేట, నందలూరు, సిద్ధవటానికి చెందిన వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఎటిఎం వద్ద మహిళను మోగించిన యువకుడు

రాజంపేట అర్బన్ మార్చి 1 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం ప్రధాన రహదారిలోని ఎడిబి ఎస్‌బిఐ బ్రాంచి వద్ద ఉన్న యూనియన్ బ్యాంక్ ఏటిఎం వద్దకు సింగనమల రాజేశ్వరి సొమ్ముకోసం వెళ్లింది. అక్కడే ఉన్న ఓ యువకుడు తాను డబ్బు డ్రా చేసి ఇస్తానని చెప్పి ఆమె నుంచి ఎటిఎం కార్డును తీసుకున్నాడు. పిన్ నెంబర్ అడిగి తెలుసుకున్నాడు. కొంత డబ్బును డ్రా చేసి ఇచ్చాడు. తర్వాత యువకుడు రాజేశ్వరిని మాటల్లో పెట్టి ఆమె కార్డును తన జేబులో వేసుకుని వేరే కార్డును ఆమెకు ఇచ్చాడు. తర్వాత ఆమె ఇంటికి వెళ్లిపోయింది. అయితే గురువారం రూ. 40వేలు, శుక్రవారం రూ.10 వేలు డ్రా చేసినట్లు రాజేశ్వరికి మెసేజ్ రావడంతో ఆమె లబోదిబోమంటూ రాజంపేట అర్బన్ పోలీసులను ఆశ్రయించింది. సిసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితుని కోసం గాలిస్తున్నారు.

## కర్నాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

బి.కొత్తకోట, మార్చి 1, ప్రభాతవార్త

ఓ వ్యక్తి కర్నాటక అక్రమ మద్యం తరలిస్తూ బి.కొత్తకోట పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు.కర్నాటక రాష్ట్రం కోలార్ తాలూకా శ్రీనివాసపురం గౌను పల్లికి చెందిన మహ్మద్ రఫీ కర్నాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తుండగా ఏఎస్సై బొజ్జ నాయక్ గొల్లపల్లె కనికలతోపు రైల్వే ట్రాక్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.5900 విలువ గల 144 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతాం

### - వారి త్యాగాలను వృథా పోనివ్వం

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త



మహానేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాబూ జగ్జీవన్ రామ్ విగ్ర హం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ సామాజిక న్యాయమైన మాదిగ, మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం ఎంతో మంది తమ ప్రాణాలను సైతం అర్పించారని వారి త్యాగాలను వృథా పోనివ్వమని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సాధించి అమర వీరుల ఆశయాలను నెరవేరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో చిన్నయ్య, ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, బొంతల ఓబులేసు, చంద్రకుమార్, మైలవరం మండలం అధ్యక్షులు నాగన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.

## కమలాపురంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

కమలాపురం, మార్చి 1, ప్రభాతవార్త

కమలాపురంలో శుక్రవారం బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గోపాలపురం, పాచికలపాడు, విభరాపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు పథకాల పట్ల ప్రజలు ఆకర్శితులై ఏపీ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు నాయకత్వం అవసరమని ప్రజలు స్వచ్ఛందంగా నియంత వైసీపీ నుంచి ప్రజా క్షేమం కోరే తెదేపాలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు దివాకర్‌రెడ్డి, ఖాదర్ బాషా, విభరాపురం సుబ్బరాయుడు, పాచికలపాడు శేషారెడ్డి, గోపలాపురం సుధాకర్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ సీజ్

పెండ్లిమర్రి, మార్చి 1, ప్రభాతవార్త

పెండ్లిమర్రి మండలం వెల్ల టూరు గ్రామంలో అనుమతులు లేకుండా అర్హత లేకపోయినా ఆసు పత్రి ఏర్పాటు చేసి కేవలం ప్రథమ చికిత్స చేయకుండా ఎంబీబీఎస్ స్థాయిలో సొంత వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీలు చెలగాటం ఆడుతున్నారు. కేవలం ప్రథమ చికిత్స చేయాల్సిన ఈ వైద్యులు అర్హతకు మించి వైద్యం అందిస్తున్నారు. ఎంబీబీఎస్ వైద్యుడికి ఏమాత్రం తీసిపోకుండా ఆసుపత్రి ఏరానపటు చేసి మరీ చికిత్స చేస్తున్నారు. ఆ పరీక్షలు, ఈ పరీక్షలంటూ అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎట్టకేలకు స్పందించిన డీఎం హెచ్‌వో పెండ్లిమర్రి పీహెచ్‌సీ మెడికల్ అధికారి డా.జేవీఆర్ ప్రసాద్‌ను తనిఖీ చేయాలని ఆదేశించడంతో శుక్రవారం ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ పరిశీలించి తప్పుడు వైద్యం అందిస్తున్నారని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వతమైన పరిష్కారానికి ఉన్నతా ధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రీవాల్యుయేషన్ ఫీజుని తగ్గించాలని వినతి

కడప మార్చి 1, ప్రభాతవార్త



కడప ఆర్ట్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు సంబం ధించి రీవాల్యుయేషన్ ఫీజుని 400 రూపాయలు పెట్టడం పట్ల కళాశాల విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం మీద విద్యార్థు లందరూ ఒక యూనియన్‌గా ఏర్పడి పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఫీజుని 200/- రూపాయలకు తగ్గించాలని ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్‌కి వినతి పత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపాల్ అధిక ఫీజుల గురించి సంబంధిత బాధ్యులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఈ క్రాప్ పంట నమోదు వివరాలు వెల్లడించాలి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:



రబీలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ బుకింగ్ నమోదు వివరాలను గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో వెల్లడించాలని లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. శుక్ర వారం స్థానిక వ్యవసాయ కార్యా ల యంలో విలేకరులతో మాట్లాడారు. లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలోని రామాపు రం లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, వీరబల్లి మండలాల్లో 942 ఎకరాలకు ఈ క్రాప్‌డ బుకింగ్ చేయించాలని ఈనెల 1వ తేదీ నుంచి 5 వరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులకు వివరాలు తెలియజేసి ఆర్‌బీకే కేంద్రాలలో నమోదు జాబి తాను అతికించాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ పేర్లు లిస్టులో లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సంబేపల్లె, మార్చి 1, ప్రభాతవార్త

మార్చి 3వ తేదీ జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం సంబేపల్లె ప్రాథమిక వైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు వాహనంలో వెళ్లి మైక్ ద్వారా అవగాహన కల్పించారు. 0-5 సంవత్సరాల పిల్లలకు చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వంద శాతం లక్ష్యంగా సిబ్బంది పని చేయాల న్నారు. పాఠశాలల్లో, బస్టాండ్ల వద్ద పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, సూపర్‌వైజర్ సదాశివరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నగరానికి రానున్న మైలవరం ప్రాజెక్టు జలాలు

కడప కార్పొరేషన్, మార్చి 1, ప్రభాతవార్త

మైలవరం జలాశయం నుంచి కడప నగరానికి నీటిని విడుదల చేశారని, కమలాపురం వరకు చేరుకున్నాయని కార్పొరేషన్ డివిజనల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు కరీముల్లాఖాన్ తెలిపారు. త్వరలో కడప నగరానికి మైలవరం జలాశయం నుంచి నీరు వచ్చి చేరుతుందని వెల్లడించారు. ఆ నీరులో 40% వృథా అవుతుందని చెప్పారు. అదనంగా మరింత నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు, కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మైలవరం అధికారులను ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. కనుక కడప నగరానికి సరిపడా నీరు మరో మూడు రోజుల్లో రానుందని, అంత వరకు నీటిని పొదుపుగా వాడు కోవాల్సిందిగా కడప వాసులను కోరారు. వేసవి కాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త

పెద్దముడియం మండలం గుండ్లకుంట గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో 396 మందికి వైద్య పరీక్షలు చేసి వారికి మంజులు పంపిణీ చేయడం జరిగింది.

### పేరు మార్చుకోబడినది

సయ్యద్ అమ్మిరున్నిసా భర్త సయ్యద్ అక్బర్ వల్లి, డోర్.నెం. 2/246, జెండామాను, శ్రీ కోదండరామస్వామి దేవాలయం, దర్జిపల్లిరోడ్, ఒంటిమిట్ట (మం), వైయస్ఆర్ జిల్లా. ఏపీ. నా క్రొత్త పేరు సయ్యద్ అమిరున్నిసాగా పిలువబడును గమనించగలరు.

## మొరుసుకాపులను గుర్తించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు

– టీడీపీ నాయకుడు మదన్‌మోహన్‌రెడ్డి

**తంబళ్లపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా గుర్తింపు పొందిన మొరుసు కాపు రెడ్లు దశాబ్దాలుగా ద్వితీయ శ్రేణి నాయకులుగా కొనసాగుతున్న నేపథ్యంలో వారికి ఒక్క సారి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా మొరుసుకాపురెడ్డి దాసరిపల్లి జయచంద్రారెడ్డికి అవకాశాన్ని ఇవ్వడం హర్షనీయమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని టీడీపీ మండల స్థాయి నాయకుడు ముద్దల దొడ్డి మదన్‌మోహన్‌రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొరుసుకాపు రెడ్లు నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంతో పాటు ఆర్థిక అంగ బలం ఉన్నా అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు వాడుకున్న చందాన మమ్మలను ద్వితీయ శ్రేణి నాయకులుగా నేటికి వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 60 వేల ఓట్లు కలిగిన మొరుసుకాపులను గౌరవించి టీడీపీ టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తున్న చంద్రబాబునాయుడు చరిత్రలో మిగిలిపోయాడని ఆయన ఇచ్చిన అవకాశాన్ని ఓ మొరుసుకాపు రెడ్డిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. జయచంద్రారెడ్డిని మొరుసు కాపురెడ్లు ఐకమత్యంతో అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపి మొరుసుకాపు రెడ్ల సత్తా చాటుతామని ధీమాగా చెప్పారు.

## వెంకటరమణ నాయుడు మృతి టీడీపీకి తీరని లోటు

– టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి

**తంబళ్లపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం అన్నగారుపల్లెకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు వెంకటరమణ నాయుడు గురువారం ఎద్దుల బండి ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి వెంకటరమణ నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ తెదేపా నాయకుడు వెంకటరమణ నాయుడు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన లేని లోటు తీర్చలేదన్నారు. అనంతరం వెంకటరమణ నాయుడు భార్య, పిల్లలను ఓదార్చి మీ కుటుంబానికి నేను పెద్దన్నగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. తాజ్, మార్కిరి ఆంజనేయరెడ్డి, మల్లికార్జున నాయుడు, భాస్కర్ నాయుడు, రవిచంద్ర నాయుడు, సుబ్బారెడ్డి, నాగేంద్ర, బాలాజీ, మల్లికార్జున్ నాయుడు, దొరస్వామి, పత్తికొండ త్యాగరాజు, తులసీధర్ నాయుడు, పాలగిరి సిద్ధ, చెన్నకృష్ణ, కువైట్ శంకర్, ఎర్రగుడి సురేష్, కె.వి.రమణలు వెంకటరమణ నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– సీఐ ఆర్.మోహన్

**కలికిరి, మార్చి 1, ప్రభాతవార్త:**



మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలుసైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కలికిరి సీఐ ఆర్.మోహన్ గ్రామస్థులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని అద్దెవారిపల్లె గ్రామానికి సీఐ సందర్శించి ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇటీవల సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అవి కూడా గ్రామీణ ప్రాంత ప్రజలే ఎక్కువగా మోసపోతున్నారన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఫోన్లు చేసి ఓటీపీ చెప్పాలని అడిగినా చెప్పకూడదన్నారు. అదేవిధంగా గ్రామాల్లో వెరైనా కొత్త వ్యక్తులు సంచరించినా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు అధికారులకు పోలీసులకు సహకరించాలని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మదనపల్లె కాంగ్రెస్ పార్టీలో జోష్

రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



తిరుపతిలో ఎస్వీ యూనివర్శిటిలో ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల తలపెట్టిన న్యాయసాధన సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి టిటిడి కళ్యాణ మండపం, సంతరోడ్డు మీదుగా బెంగుళూరు బస్టాండు ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళారు. నియోజకవర్గం నుండి 10కార్లు, 9బస్సుల్లో దాదాపు వెయ్యిమంది కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యేక హోదాకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రంలో పార్టీ అధికారంలోకి రాగానే ఏపికి ప్రత్యేక హోదా ఇస్తుందని తెలిపారు. మదనపల్లె అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో పనిచేస్తుందని వెల్లడించారు.

## పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

బిజెపి నాయకులు ధర్నా

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



ప్రజలను రక్షించాల్సిన వారే కుట్రలకు పాల్పడుతున్నారని, పశ్చిమబెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ బిజెపి ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని చిత్తూరుబస్టాండులో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యఎంత దారుణంగా ఉందో సందేష్‌ఖాలీలో జరిగిన సంఘటనలు నిదర్శనమన్నారు. తృణముల్ నాయకుడు షేక్ షాజహాన్ అతని అనుచరులు దాడులు చేశారు. మహిళలపై ఇష్టానుసారంగా లైంగికదాడులకు పాల్పడ్డారు. షాజహాన్‌పై ఇప్పటికే పలు ఫిర్యాదులు ఉన్నాయన్నారు. మహిళలపై లైంగికదాడులకు పాల్పడమే కాకుండా భూములను లాక్కొని కేసులు పెట్టడం జరిగిందన్నారు. మమతా ప్రభుత్వం చేస్తున్న ఈ హింసాత్మక దాడులు బిజెపి ఖండిస్తోందన్నారు. కోసూరి భవాని మాట్లాడుతూ బెంగాల్‌లో రాజకీయ హింస, నియంతృత్వానికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు కోసూరి భవాని, మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, కొండయ్య, దివాకర్, గణపతి, శంకర్‌రెడ్డి, బుజ్జి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం

**కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :**

మండలంలోని సచివాలయాల వాలంటీర్లకు శనివారం ఉదయం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కురబలకోట ఎంపిడిఓ హరినారాయణ తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి వాలంటీర్లు అందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సన్మానంతో పాటు నగదు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొంటారని, ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతిల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## సబ్‌జైలులో కార్యకర్తలను పరామర్శించిన టిడిపి నాయకులు

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



అక్రమ కేసుల్లో మదనపల్లె సబ్‌జైలులో ఉన్న బంగారుపాళ్యం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, కార్యకర్తలను శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ రాజనరసింహులు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, ఆర్‌జె.వెంకటేష్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎన్నికలకు ముందు కేసులు పెట్టి టిడిపి కార్యకర్తలను వేదించడం భావ్యం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఓడించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా పార్టీకే ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ మల్లికార్జుననాయుడు, దొరస్వామినాయుడు, గుత్తికొండ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లీజు రిజిస్ట్రేషన్‌లను అడ్డుకొన్న బివైఎస్ నాయకులు

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లకై అనర్హులకు అక్రమ లీజు రిజిస్ట్రేషన్ చేస్తుండగా శుక్రవారం బహుజన యువసేన నాయకులు అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ సిరికల్చర్ అధికారులు అధికార పార్టీ ప్రలోభాలకు లోనై అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వం రీలింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్లకై 75శాతం ప్రభుత్వం కల్పిస్తూ 25శాతం బెనిఫిషిరి వద్ద తీసుకొని వారికి కేటాయించిన స్థలాలను అనర్హులకు కేటాయిస్తూ ప్రొసిడింగ్ ఇచ్చారని వీటిపై నిరసన చేస్తూ సంబంధిత అధికారులకు వినతిపత్రాల ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కోర్టు ద్వారా నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినా వీటిని పట్టించుకోకుండా అధికారులు సబ్‌రిజిష్టర్ కార్యాలయం నందు లీజు అగ్రిమెంట్లు చేస్తున్నారన్న సమాచారం రావడంతో అడ్డుకోవడం జరిగిందన్నారు. అర్హులైన వారికి ఈ స్థలాలను కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం జరగకుంటే ఆందోళన కార్యక్రమాలు, ఆమరణ నిరాహారదీక్షలు చేపడుతామన్నారు.

## శంకర్‌యాదవ్ వెంటే మీమంతా

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వెంటే మీమంతా అంటూ తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శంకర్‌యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ మండల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పట్టులేని నాయకునికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం నిరాస చెందుతున్నామన్నారు. రెండు రోజుల క్రితం విజయవాడలో చంద్రబాబునాయుడు నివాసం వద్ద నిరసనలు చేయగా త్వరలోనే హామీ ఇవ్వనున్నట్లు ప్రకటించారన్నారు. శంకర్‌యాదవ్ అభ్యర్థనపై చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారని తెలిపారు. ఐవిఆర్‌ఎస్ ద్వారా పార్టీశ్రేణులు ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారంరోజుల్లో న్యాయం చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనాథ్‌రెడ్డి, కన్వీనర్ వైజి.సురేంద్ర, వెంకటరమణ, రెడ్డప్పరెడ్డి, నారాయణస్వామిరెడ్డి, శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.


## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

**మదనపల్లెక్రైం, మార్చి 1 ప్రభాతవార్త :**




విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని రిటైర్డు బ్రిగేడియర్ కలికిరి సిఐఏటి స్కూల్ డిఐజి అనుపమశర్మ పేర్కొన్నారు. శుక్రవారం సిటిఎం పంచాయితీ చిలకవారిపల్లె వద్ద ఇంటర్నేషనల్ డిల్లీ పిబ్లిక్‌స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అనుపమశర్మ మాట్లాడుతూ క్రీడాభివృద్ధితోనే దేశానికి ప్రత్యేక గుర్తింపు వస్తొందతన్నారు. ఒకప్పుడు భారతదేశానికి ఒలంపిక్స్‌లో తక్కువ సంఖ్యలో మెడల్స్ వచ్చేవని, ప్రభుత్వాలు క్రీడలకుఅధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఒలంపిక్స్‌లో ఎక్కువ మెడల్స్ సాధించి తలెత్తుకునేలా చేశారన్నారు. కలికిరి సిఐఏటి కమాండర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం సంపాదించి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలచే స్పెషల్‌క్యాంపు



**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆద్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్టపల్లెను వారం రోజులు పాటు దత్తత తీసుకొని క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో భాగంగా స్కూల్ పిల్లలకు కంప్యూటర్‌పై అవగాహన, ఓటుహక్కుపై అవగాహన, స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. తొలిరోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈసర్వే ద్వారా వివిధ సమస్యలు తెలుసుకొని సర్పంచ్‌తో చర్చించి సమస్యల పరిష్కరానికిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణకుమార్‌రెడ్డి, అధ్యాపకులు కె.మంజుబాలాజి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :**

రామసముద్రం ప్రభుత్వజూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 229మందికిగానూ 17మంది గైర్హాజరు కాగా 212మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ మురళీధర్ తెలిపారు. ఈ పరీక్షలకు పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం

**మదనపల్లెక్రైం, మార్చి 1 ప్రభాతవార్త :**



మదనపల్లె డిల్లీ ఇంటర్‌నేషనల్ పబ్లిక్‌స్కూల్‌లో శుక్రవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కలికిరి జేఎన్‌టియూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైన్స్ దినోత్సవాలు నిర్వహించడంతో విద్యార్థులు నైపుణ్యాన్ని వెలికితీయవచ్చు అన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటారని వాటిని వెలికితీయడం కోసం ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో కరస్పాండెంట్లు అమృత, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ జాతి అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేస్తాం

– అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రవీంద్రమాదిగ

**రాయచోటి, మార్చి 1, ప్రభాత వార్త :**



మాదిగ జాతి అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై. రవీంద్ర మాదిగ పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చి 1వ తేదీన అమరవీరుల దినోత్సవాన్ని ఎంఆర్‌పిఎస్ శ్రేణులు రాయచోటిలో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండడంతో అందులో భాగంగానే అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు స్థలం వద్ద నిర్వహించిన ఎంఆర్‌పిఎస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రవీంద్ర మాదిగ, లాయర్ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటరమణలు అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై పాలకులు ఇచ్చిన హామీలు నిర్వహించకుండా ఉన్నందున మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన పోరులో వీర మరణం పొందిన అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి త్యాగాలను ఏ లక్ష్య సాధనకైతే అమరులైయ్యారో ఆ వర్గీకరణ సాధించిన రోజే వాళ్లకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. మీ త్యాగం జాతి ఎన్నటికీ మరవదని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సొట్ట రెడ్డిశేఖర్, ఎంఆర్‌పిఎస్ పీలేరు నియోజకవర్గ యువసేన అధ్యక్షులు విశ్వనాథ, మండల అధ్యక్షులు చరణ్ మోహన్, ప్రదీప్, గోపి, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**పీలేరు, మార్చి 01 ప్రభాతవార్తః**



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతుండటంతో విద్యార్థులు 8 గంటల నుంచే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. తల్లిదండ్రులు కొందరు తమ పిల్లలతో పరీక్షా కేంద్రాలలో వారికి కేటాయించిన గదులను చూపించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల, శ్రీమేధ జూనియర్ కళాశాల్లో మొత్తం 5చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకేషనల్ విద్యార్థులు కూడా గదులు కేటాయించిన విషయంలో తికమక పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మై ఫస్టు ఓట్ ఫర్ సీబిన్ కార్యక్రమం




**పీలేరు, మార్చి 01 ప్రభాతవార్తః**

స్థానిక సీఎన్ఆర్ ఆ ర్ట్సు అండ్ సైన్సు డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు యువత టీఎన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీ ఎన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అబ్బూరి చంద్రబాబునాయుడు తెలుగుయువత రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి స్పోర్ట్సు మల్లి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ముబారక్, ఎన్టీఆర్ నఫీస్ ల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని యువతకు ఓటుపట్ల అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 18సంవత్సరాలు నిండిన యువతకోసం కళాశాలలో తెదేపా తరఫున అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఆయా కళాశాలలో యువతతో కలిసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మీరు వేసే ఓటే మీభవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ తెలుగుయువత నాయకులు భాను ప్రకాష్, అబ్దుల్లా, సాదిక్, షరీప్, సందీప్, శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

**పీలేరు, మార్చి 01 ప్రభాతవార్తః**



మండలంలోని కేవి.పల్లె ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓసీ, బీసీ, విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు చెల్లించి మార్చి 31 వ తేదీ లోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫలితాల ఆధారంగా అడ్మిషన్లు ఇస్తామని తెలిపారు.

## ముస్లీం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**పీలేరు, మార్చి 01 ప్రభాతవార్తః**

వాల్మీకిపురం మండలంలోని గండబోయినపల్లె కస్పాలోని జామియా మసీదు నందు ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి రూ.లక్ష విరాళంను ముస్లీం మత పెద్దలకు అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు హరీష్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముతవల్లి మహమ్మద్ షరీఫ్, గ్రామస్తులు వలిషామీర్, కాసిం, మౌలా ఖాదర్‌బాషా, కాసిం తదితరులు పాల్గొన్నారు.

## 4వ తేదీ మెగాజాబ్ మేళా

**పీలేరు, మార్చి 01 ప్రభాతవార్తః**

స్థానిక సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాలలో 4వ తేదీ సోమవారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేళాలో యువత డిగ్రీ, పీజీ చేసిన వారు అర్హులన్నారు. జాబ్ మేళాలో మేడ్‌ప్లస్, పేటీఎం, బిగ్‌సీ, ముత్తూట్‌ఫైనాన్సు, అపోలో ఫార్మసీ, యంగ్‌ఇండియా, టాటా ఎలక్ట్రానిక్‌లు పలు కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈఅవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బస్టాండు ప్రారంభోత్సవం కోసం శరవేగంగా పనులు

దశాబ్దాల కళ నెరవేరబోతోందని స్థానికుల హర్షం

**గుర్రంకొండ, మార్చి 1, ప్రభాతవార్త**



గుర్రంకొండలో నూతన బస్టాండు ప్రారంభోత్సవం కోసం ఆవరణలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆవరణలో వున్న రాళ్ళు, మట్టిలను తరలించి బస్టాండు రూపురేఖలు మారుస్తున్నారు. దీంతో స్థానికులు సుమారు ఐదు దశాబ్దాల కళ నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏడాది కాలంగా బస్టాండుకోసం వాగులుగా వున్న స్థలాన్ని యంత్రాల సాయంతో చదును చేసి బస్టాండును తయారు చేశారు. ఈ బస్టాండుకు బస్టాండు పనులు నిర్మించాలని ఎంపిని గట్టిగా పట్టుబట్టడంతో గుర్రంకొండను అభివృద్ధిపథంలో నడిపించాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి సహకారంతో ఎపియమ్‌డిసి నిధులతో రూ. 35 లక్షలు, గ్రామ సర్పంచ్ జమీర్‌అలీఖాన్ పంచాయితీ నిధులు రూ. 7లక్షలు, జెడ్‌పి క్రింద రూ. 5 లక్షలుతో నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపిటిసి ఖధీర్, నాయకులు నాయిని శివశంకర్‌లు తెలిపారు. నందమూరి తారకరామారావు గుర్రంకొండలో ప్రచారము వచ్చినప్పటి నుండీ బస్టాండు నిర్మించాలని స్థానికులు మొరపెట్టుకొనేవారు. ప్రతి నాయకుడూ ఎన్నికలప్పుడు చెప్పడం అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అలాగే నిలిచిపోయింది. ప్రస్తుతం ఇప్పుడు ఆ కళ నెరవేరినదని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. రెండు మూరు రోజులలో ప్రారంభోత్సవం అవుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

## అందరి ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

ఈవోపీఆర్డి బాల కుమార్



**రాజంపేట, మార్చి 01, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేద ప్రజల ఆరోగ్యమే,రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని ఈ.వో.పీ.ఆర్డి జల్లి బాబు కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెనగలూరు మండలంలోని సచివాలయం 1లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎంచుకున్నారన్నారు.భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ,మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల రాష్ట్రంగా నిలిపారన్నారు.ఈ సంక్షేమ పథకాల్లో భాగంగానే ప్రజల ఆరోగ్యాన్ని కూడా ప్రధాన భాగంగా ఎంచుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని విధాల బాగుంటారని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రజలకు వైద్యం అందే విధంగా ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో,జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రముఖ వైద్యులైన జనరల్ మెడిసిన్,ఇ.ఎన్టి స్పెషలిస్టులను పిలిపించి ఆరోగ్య సేవలు అందించడం జరిగిందన్నారు. దీనికిగాను మండల ఉపాధ్యక్షుడు కొండూరు విజయ రెడ్డి ప్రధమంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలు చేయించుకుని ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి,మండల శాఖ అధికారులు పాల్గొని జగనన్న సురక్ష ఆరోగ్య కేంద్రాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ వైద్య సేవలకు ప్రజలు విరివిగా పాల్గొని వైద్యసేవలు పొందారని తెలిపారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

**కురబలకోట, మార్చి 1 ప్రభాతవార్త :**

మండలంలో ఆదివారం నిర్వహించే జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కురబలకోట పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆదివారం 0-5ఏళ్ళ లోపు పిల్లలను తల్లిదండ్రులు పోలియోకేంద్రాల వద్దకు తీసుకువచ్చి పోలియో చుక్కలను వేయించుకోవాలన్నారు. ఆరోజు పోలీయోచుక్కలు వేయించుకోలేనివారికి సోమ, మంగళవారం గుర్తించిన పోలీయో కేంద్రాల్లో పోలియేచుక్కలను వేస్తామని ఆయన తెలిపారు.

## వెనుకబడిన వర్గాలను అభివద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యం

ఆపేసిన పథకాలు అమల్లోకి తీసుకోస్తాం : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి

**కేవి.పల్లె, మార్చి 01 ప్రభాతవార్తః**

వెనుకబడిన వర్గాలకు అభివద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యమని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవాండ్లపల్లె, జిల్లేళ్లమంద తాండా, నగిరి, శెట్టిపల్లె, వడ్డిపల్లె తదితర గ్రామాల్లో బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో రెండవ రోజు కొనసాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పేదల సంక్షేమం కోసం పెళ్లికానుక, చంద్రన్న భీమా, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా సంక్రాంతి కానుక, అన్నా క్యాంటీన్ లాంటి పథకాలు తీసుకువచ్చారన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వాటిని రద్దుచేసి పేదల నోటికాడ కూడు లాగిన జగన్‌రెడ్డికి ప్రజలు గద్దె దింపడం ఖాయమన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే రద్దుచేసిన పథకాలు మళ్లీ అమలు చేసి అందరికి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మండలంలోని జిల్లేళ్లమంద గ్రామం పూర్తిగా సీసీ రోడ్డు, డబుల్‌రోడ్డు, హెల్త్ సెంటర్లు, సబ్‌స్టేషన్ నిర్మాణాలు చేపట్టి దేవాండ్లపల్లె, నుంచి మిగతా గ్రామాలకు వెళ్లాలంటే తె ప్పల్లో తిరిగే సమయంలో పింఛానదిపై వంతెనలు నిర్మించి వారధిగా నిలిచిం ది నల్లారి కుటుంబమేన న్నారు. మానాన్న స్వర్గీయ నల్లారి అమరనాధ రెడ్డి కాలంలో విద్యుత్ లే ని సమయంలో రెస్కో కరెంటు తప్పించి అందరికి సేవా కార్యక్రమాలు చేసి అందరికి అండగా నిలిచా మన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రాగానే గ్రామాల వారిగా మరి న్ని సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహాల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

బద్వేలు అర్బన్ , మార్చి 01 ప్రభాతవార్త :



పట్టణంలోని కాపువీధి, బెస్తవీధి, అమ్మవారిశాల వీధి, దర్గావీధి కూడ్ల నందు వెలసి శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లి దేవాలయం నందు శ్రీ సత్యమ్మ తల్లి, లక్ష్మిదేవి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ పోతురాజు ఉత్సవ విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహాల ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను తిలకించారు. అనంతరం స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. నేడు శనివారం స్వామివార్ల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం పలువురు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జరగబోయే కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ అబివృద్ధి కమిట సభ్యులు తెలిపారు.

# నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ

బ్రహ్మంగారిమఠం, మార్చి 01 ప్రభాతవార్త :



మండలంలోని కస్తూరి భాగాంధీ బాలికల విద్యాలయం నందు నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో 10 వతరగతి చదువుతున్న 38 మంది విద్యార్థినిలకు ఉచితంగా పరీక్షా మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో పుల్లయ్య పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకురావాలని పరీక్షలలో ఎలాంటి భయానికి లోనుకాకుండా పరీక్షలు రాయాలన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కూడా తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే కష్టపడి చదివి లక్ష్యసాధనకు కృషిచేయాలని ఏ ఒక్క విద్యార్థిని కూడా పరీక్షా కాలంలో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థినిలకు సూచించారు. పరీక్షా మెటిరియల్ పంపిణీ చేసిన దాత అరిగెల సురేంద్ర, భూమిరెడ్డి సురేష్‌ల సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అనూష, అధ్యాపకులు జగన్, నేస్తం సేవా సంస్థ ప్రతినిధులు కొండారెడ్డి, చెన్నకేశవరెడ్డి నారాయణరెడ్డి, మీకోసం విష్ణువర్ధన్, హార్స్ సొసైట ఎర్రంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పన్నులపై వడ్డీ మాఫిని సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ

బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త :



మున్సిపాలిటీకి పాత బకాయిలు, ఇంటిపన్ను, స్థల పన్ను చెల్లించవలసిన వారు ఈ నెల 31వ తేదిలోపు చెల్లించినట్లయితే ఆస్థిపన్నుపై వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పురపాలక సంఘాలలో ఆస్థి మరియు ఖాళీజాగాలపై ఒక్కసారిగా చెల్లించిన వారికి వడ్డీ మినహాయింపు ఉంటుందన్నారు. ఈ నెల 31వ తేదిలోపు పాత బకాయిలు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. మున్సిపాలిటీకి కట్టవలసిన పన్నులు సచివాలయలలో గాని, మున్సిపాలిటీలలో గాని, ఆన్‌లైన్ ద్వారా గాని, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చన్నారు. ఈ వడ్డీ మినహాయింపు పాత బకాయిలున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో టీకాలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త :



0-5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో టీకాలు వేయించాలని దేవళంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సుమలత, నజియా మేహాలు తెలిపారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన పోలీయో దేశ వ్యాప్తంగా పాటించడం జరుగుతుందని 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఆ రోజు వేయించని వారు 4, 5 తేదీల్లో వేయించాలన్నారు. కార్యక్రమంలో దేవదానం, ఎంపిహెచ్ఓ సరళాదేవి, సురేంద్రారెడ్డి, మనీ, శివకుమార్, భరత్‌కుమార్, దీప్తి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై రంగనాథుడు

పులివెందుల టౌన్, మార్చి 1, ప్రభాతవార్త ః



పులివెందుల పట్టణంలో శ్రీరంగనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి వారు హంస వాహనంపై ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

– మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి



రామాపురం, మార్చి 1, ప్రభాతవార్త:

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరపల్లి సచివాలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ ముక్కోటి భారతమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టడం వల్ల పేద, ధనిక వర్గాలు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఇంటి వద్దకే వైద్యం అందేలా చూడడం మహత్తర కార్యక్రమమన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వినోద్‌కుమార్, సీహెచ్ ఎలియాజర్, పంచాయతీసెక్రటరీ సాయి, గ్రామస్థాయినాయకులు, ప్రజలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మంగంపేట మండలానికి ఆదర్శం

– అంచలంచెలుగా పునరావాస గ్రామాల అభివృద్ధి

– ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



ఓబులవారిపల్లె, మార్చి 1, ప్రభాతవార్త:

పునరావాస గ్రామాలు దిన దినాభివృద్ధి చెందుతూ అంచలంచెలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. శుక్రవవారం మండల పరిధిలోని మంగంపేట సచివాలయంలో నిర్వహించిన పునరావాస గ్రామాల ఇంటి పట్టాలకు సంబంధించి ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మండలానికి పునరావాస గ్రామాలు ఆదర్శం కావాలని అందుకే కోట్ల రూపాయలు వెచ్చించి ఏపీఎండీసీ నిధుల ద్వారా దినదినాభివృద్ధి జరుగుతోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మండలానికి మంగంపేట ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వం అటు ఏపీ సంస్థ అధికారుల సహకారంతో ఎండీ ముందు చూపుతో అన్నిరంగాల్లో మంగంపేట అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముందుగా గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ భరత్‌కుమార్‌రెడ్డి గజమాలతో క్రేన్ సహాయంతో స్వాగతం పలికి ఎంపీ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు తల్లెం వెంకటరమణారెడ్డి, ఉప సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హరిబాబు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# 18, 13 వార్డుల్లో బాబూ ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, మార్చి 1, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 18, 13 వార్డుల్లో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారని మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18వేలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, బాల పుల్లారెడ్డి, గండి శీను దాదాపీర్, మదార్‌వలీ, షబ్బీర్, పరాజ్, సలీం, సద్దాం, గైబు, శ్యామీర్ హుసేన్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు

నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్

రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :



జగనన్న పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మండలంలోని కురిజల పంచాయితీలో ఇండ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ హాయంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గురించి సుదీర్ఘంగా వివరించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జగనన్న పాలనలో పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని వారికి తెలియజేశారు. జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. బావితరాల భవిష్యత్తు కోసం రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ తిరిగి జగన్ననే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల నాయకులు చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు అక్కచెల్లమ్మలకు పంపిణీ చేశారను. ఈ కార్యక్రమంలో కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, కేశవ రెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, భాస్కర్‌గౌడు, సుబ్బారెడ్డి, నందకిశోర్‌రెడ్డి, గెవెన్న, జయరామిరెడ్డి, రాధారెడ్డి, దొడ్డిపల్లె ఆనంద్, సిహెచ్‌ప్రకాస్, ఆంజిరెడ్డి, మస్తాన్, తిమ్మరెడ్డి, బాలాజి నరసాపురం రవి, చరణ్, ఆదినారనాయణ, రెడ్డప్ప నాయుడు, సృజనమూర్తి, తిప్పరాజు, క్రిష్ణమూర్తి, రెడ్డివీరగౌడు, చంద్ర , శివ, కేశవ, అంబరీష్, బసప్ప, నూరుల్లా, తాషీర్, ఇంతియాజ్, అక్బర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం

రాయచోటి, మార్చి 1, ప్రభాత వార్త :



త్వరలో జరగబోవు 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వివరించారు. శుక్రవారం 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెండింగ్ ఫామ్స్ పరిష్కారం, మీడియా రిపోర్టులపై చర్యలు, ఓటరు కార్డు జనరేషన్, ప్రింటింగ్, పంపిణీ వివిధ అంశాలలో సిబ్బందికి ఎన్నికల శిక్షణా తరగతులు నిర్వహణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ఎన్నికల జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఇతర అంశాలలో పూర్తి చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి బి. బిఆర్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకను పరిష్కరించాల్సిన 13వేల ఫామ్స్‌ను త్వరగా పరిశీలన పూర్తి చేసి వెంటనే సిఇఓ కార్యాలయానికి నివేధిక పంపాలన్నారు. నూతనంగా ప్రింట్ అయిన ఓటర్ కార్డులను పోస్టల్ శాఖతో సమన్వయం చేసుకొని సంబంధితులకు అందేలా తగిన పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేధిక రూపొందించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు, మీడియా వారికి కూడా ఎన్నిలకు సంబంధించిన అంశంపై అవగాహన కార్యక్రమంలో ఏర్పాటుకు షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాల్లో తమ సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తులు

రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :

మండలంలోని దిన్నెపల్లె వద్ద ఉన్న ఏపి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానం కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ మునుస్వామి నాయక్ తెలిపారు. ప్రవేశం పొందగలిగిన విద్యార్థుల ఓసి, బిసిలు రూ.150లు రుసుం, ఎస్‌సి, ఎస్‌టిలు రూ.75లు చెల్లించి ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నిరుపేద ప్రజలకు సేవలందించడమే వాసవి-వనితాక్లబ్ లక్ష్యం

200 మందికి బియ్యం , మజ్జిగ వితరణ చేయడం సంతోషకరం : వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్, వనితాక్లబ్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి





బద్వేలు అర్బన్, మార్చి 01 ప్రభాతవార్త :

బద్వేలు ప్రాంతంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్న పేదలను గుర్తించి వారికి సేవలందించడమే వాసవి-వనితాక్లబ్ లక్ష్యమని వాసవిక్లబ్ అధ్యక్షులు మేధాహల్‌భార్గవ్, సెక్రటరీ సుధాకర్, ట్రెజరర్ కనమర్ల పూటి వినోద్‌కుమార్, వనితాక్లబ్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి, సెక్రటరీ శ్రీదేవి, ట్రెజరర్ కుమారీలు అన్నారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు లీపు సంవత్సరం పురస్కరించుకుని నిరుపేదలకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో పట్టణంలోని వాసవి -వనితాక్లబ్ ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలకు బియ్యం వితరణతో పాటు అలాగే చల్లని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, మహిళా మండలి అధ్యక్షులురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి లతోపాటు పలువురి చేతుమీదుగా వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాటు బద్వేలు పట్టణంలో నిరుపేద ఆర్యవైశ్యులతో పాటు కులమతాలకు అతీతంగా వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు అండగా నిలుస్తూ పేదలకు చేయూత నివ్వడం సంతోషకరమన్నారు. అనంతరం పెసల సుబ్రమణ్యం, వనితాక్లబ్ మాజీ అధ్యక్షురాలు పత్తి రమాదేవి, చింతకుంట ధనలక్ష్మి, చాటకొండు వెంకటసుబ్బయ్య, కొప్పరపు సువర్ణ లతతో పాటు పలువురుమాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా బద్వేలులో వాసవి-వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. లీపు సంవత్సరం పురస్కరించుకుని పలువురు దాతల సహకారంతో బియ్యం, మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకమరమన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని పలువురిని వారు అభినందించారు.

# రాంప్రసాద్‌రెడ్డికి పెరుగుతున్న కార్యకర్తల ఆదరణ

రాయచోటిటౌన్, మార్చి 1, ప్రభాతవార్త :



రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రోజురోజుకూ కార్యకర్తల ఆదరణ పెరుగుతుంది. ఎస్ఎన్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో రాంప్రసాద్‌రెడ్డిని నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు వచ్చి అభినందనలు తెలియజేస్తున్నారు. జనసేన వీరమహిళ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ భరోసా ఇచ్చారు. సంబేపల్లి మండలం గురిగింజకుంట గ్రామం నాయకులు, కార్యకర్తలు రాంప్రసాద్‌రెడ్డిని కలిసి తమ సంఘీభావం తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

రాయచోటి, మార్చి 1, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం శిబ్యాల వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ శిబిరంలో డిఎంహెచ్ఓ సిబ్బంది చేస్తున్న క్లినికల్ పరీక్షలు, మందులు, మాత్రలు పంపిణీ చేయడం పరిశీలించారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డులు గురించి ఎంత మందిని రెఫరల్ చేశారనే తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రాయచోటి మండలం అభివృద్ధి అధికారి సురేంద్ర నాథ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ద్వారా ఉచితంగా పరీక్షలు, వైద్యం, అవసరమైన మందులు, మాత్రలు తీసుకొని వైద్యుల సలహాలతో అనారోగ్యాన్ని నయం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు ప్రత్యేక సంచికలో మందులు, మాత్రలు, రిపోర్టు పెట్టి అందజేశారు. కార్యక్రమంలో యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.జ్యోతి, జనరల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ రెడ్డి నరేష్, గైనకాలజిస్టు మౌనిక, ఆప్తమాలజీ ఆఫీసర్ కల్పన, మహిళా హెల్త్ సూపర్‌వైజర్ జి. రవణమ్మ, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, రామచంద్ర, ఫార్మసిస్టు ఎల్. గంగాధర్, స్థానిక శిబ్యాల వైఎస్ఆర్ సిపి నాయకులు నాగేశ్వర, షేక్. షామద్, విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంఎల్‌హెచ్‌పి శిరీషా, ఎఎన్ఎంలు వి. సరస్వతి, ఎం.అంజనమ్మ, తదదితర ఆరోగ్య సిబ్బంది, 104, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

బద్వేలు అర్బన్ , మార్చి 01 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం సురేంద్రనగర్‌లో ఇంటింటి ప్రచారం టీడీపీ నాయకులు బొజ్జా రోశన్న, సింగంపల్లె శివయ్య స్వామితో పాటు పలువురు టీడీపీ నాయకులు చేపట్టారు. సురేంద్రనగర్ ప్రచారంలో టీడీపీ నాయకులు రూపరాజు మధుసూధన్‌రావు, ప్రైవేటు సర్వేయర్ రూపరాజు శ్రీనివాసరావు పలువురు నాయకులకు స్వాగతం పలికి పార్టీ బలోపేతానికి తమవంతు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనమర్లపూటి ప్రసాద్, నరసింహనాయుడు, రిటైర్డ్ ఎంప్లాయి సత్యబాబు, మస్తాన్‌బాబు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వాలంటీర్‌లకు సన్మానం చేసిన ఎమ్మెల్యే

మైదుకూరు రూరల్, మార్చి 01, ప్రభాతవార్త:



కడప జిల్లా మైదుకూరు మండలంలోని టీ.కొత్తపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయితీలోని వాలంటీర్‌ల సేవలు గుర్తించి వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో నగదు బహుమానం ప్రశంస పత్రాలతో సన్మానం చేసిన మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, సర్పంచ్ బండి నాగేంద్ర, ఎంపీటీఓ రఘు ప్రసాద్, గౌస్ లాజం, ఇర్షాద్, శేషు, నరసింహ, చిన్న వీర భద్రుడు, గోపాల్, మల్లి, శేఖర్, క్రిష్ణ, వెంకటేష్, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచి వాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు సన్మానం చేసిన సర్పంచ్ బండి నాగేంద్ర, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ

పులివెందుల రూరల్, మార్చి 1, ప్రభాతవార్త ః



పులివెందులలో శుక్రవారం నూతనంగా మంజూరైన సామాజిక పెన్షన్లను మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇటీవల 153 నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. వీటిని ఆయా వార్డులలో లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీ తెల్లవారుజామున ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్లు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కమీషనరు రమణారెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, కొండలరావు, గాజుల శైలజ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలను ఫాలో అవ్వండి

– జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మార్చి 1, ప్రభాత వార్త :



భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన సి-విజిల్ తదితర యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి సంబంధించిన సామాజిక మాధ్యమాలను ఫాలో అవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌ల ద్వారా సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి సమాచారం ఎటువంటి ఖర్చు లేకుండా పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన సి-విజిల్ నో యువర్ కాండిడేట్ ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం వంటి యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, వాటి ద్వారా చాలా సమాచారాన్ని పొందవచ్చని ఎన్నికల సమయంలో ఈ యాప్‌లను ఉపయోగించుకొని ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు కలెక్టరేట్‌లోని సామాజిక సాంకేతికత సెల్‌వారు జిల్లా ఎన్నికల అధికారికి సంబంధించిన సామాజిక మాధ్యమాలను రూపొందించారన్నారు. ఈ సామాజిక మాధ్యమాలను ప్రజలందరూ ఫాలో అయి సమాచారాన్ని పొందవచ్చునన్నారు. ఇటువంటి సామాజిక మాధ్యమాలు, యాప్‌ల ద్వారా స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

# సభా నిర్వహణ హనుమంతరావు సొంతం

బద్వేలు, మార్చి 01 ప్రభాతవార్త :



అనేక సాహిత్య సభలు మరియు అవధానాలను రసజ్ఞ మనోజ్ఞంగా నిర్వహించడంలో కడపజిల్లాకు చెందిన హనుమంతరావుది అందవేసిన చేయి అని అవధాన సరస్వతి పీఠాధ్యక్షులు, సహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ కొనియాడారు. హనుమంతరావు తెలుగు రామాయణం, రచయిత్రి మొల్లమాంబ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేశారని ప్రసంశించారు. శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గత ఐదు రోజులుగా నర్విహిస్తున్న సౌందరయ్య లహరి మహా శతావధానంలో చివరి రోజు హనుమంతరావురాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణిశర్మ మాట్లాడుతూ 77 సంవత్సరాల వయోభారం సైతం లెక్కచేయక హనుమంతరావు నిరంతరం సమాజంలో సాహిత్య సాంస్కృతిక వికాసం వెల్లి విరిసేలా కృషి చేసి నేటియువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం మహా శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్ మాట్లాడుతూ దశాబ్ద కాలం కిందటనే గుడివాడలో జరిగిన తన అవధానానికి అధ్యక్షత వహించిన హనుమంతరావు పండతవర్గ ప్రశంసలు పొందారన్నారు. కార్యక్రమంలో విజయవాడ నగర శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, డాక్టర్ జివి. రంగాచార్యులు, ష్టావధానులు లోకా జగన్నాథశాస్త్రి, మాడుగుల శివశ్రీ శర్మ, దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం చైర్మన్ కర్నాటి రాంబాబు , హైకోర్టు న్యాయవాది దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలు

చిన్నమండెం, మార్చి 1(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాల కోసం మార్చి 3 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు తమ పాఠశాలలో అందజేయాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లను ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# కార్యకర్తలు సమిష్టి కషితో పనిచేయాలి

పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవి.పల్లె, మార్చి 01 ప్రభాతవార్తః



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేవి.పల్లె మండల పరిధిలోని అన్ని సంఘాల నాయకులు, అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు సమిష్టి కషితో పనిచేసి వైసీపీ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ యువనాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేవి.పల్లె మండల పరిధిలో కార్యకర్తల సమావేశంలో జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలతో మొదలు పెట్టి సుధీర్‌రెడ్డి ప్రసంగించారు. అట్టడుగు పేద వర్గాల ప్రజల కోసం నిరంతరం కషిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాలకు సౌకర్యాలను కల్పించడమే కాకుండా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఎంతో ముందుకు తీసుకెళ్తున్న విషయాన్ని గ్రహించి రాబోయే ఎన్నికలలో కుల మతాలకు అతీతంగా సమిష్టి కషితో పార్టీని గెలిపించేందుకు కషిచేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో యువ నాయకులు గజ్జల శీనురెడ్డి, జడ్పీటీసీ గజ్జల శ్రుతిరెడ్డిలతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గోడపత్రికలపై రంగులు వేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

పులివెందుల, మార్చి 1, ప్రభాతవార్త ః

తెదేపా మేనిఫెస్టోలో ఉన్న విషయాలను ప్రజలకు తెలియజేసేందుకు ఇటీవల గోడపత్రికలు ముద్రించి వివిధ ప్రాంతాలలో అంటించినట్లు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి కొందరు వ్యక్తులు ఆ గోడపత్రికలపై రంగులు చల్లి ముద్రించిన అంశాలు కనిపించకుండా చేశారని తెలిపారు. తొండూరు, పార్నపల్లె, పైడిపాలెం, తదితర ప్రాంతాలలో ఇలాగే చేశారని, సీసీ కెమెరాలను పరిశీలిస్తే నిందితులు తెలిసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పించి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.